సెక్టార్లను ముందుకు నడిపించే ప్రయత్నం చేస్తారు. కాబట్టి ఆ విషయంలో వాగ్వివాదాలు ఏమీ లేకుండా, ఒకటి, రెండు విషయాలు చెప్పవలసి ఉంటుంది. మన ఎల్ఓపిగారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. కరెక్టే. చాలా బాధపడవలసిన విషయం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో నిజాం పేరుతో, మనందరికీ గర్వకారణంగా ఉన్నటువంటి సంస్థ. దాని గురించి గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కాని ఇటువంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి. సిర్పూర్ పేపర్ మిల్, ఏ.పి. రేయాన్స్ వంటివి సిక్ అయిన సందర్భంగా, వాటికి అవసరమైన పల్ప్ ఇంపోర్ట్ చేసుకుంటే, ఇంపోర్ట్ డ్యూటీ వేయలేదు. ఫ్రీగా అనుమతించడం వలన సిర్పూర్ పేపర్ మిల్లు చాలా దెబ్బ తిన్నది. అలాగే డంపింగ్ డ్యూటీ వేయకుండా, పూర్తిగా ఇగ్నోర్ చేశారు. అటువంటి చర్యల వలన కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు దెబ్బతిన్న మాట వాస్తవం.

4.40 సా.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈ అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా కొన్ని ముఖ్యమైన అంశాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. అసెంబ్లీలో అప్రాప్రియేషన్ బిల్లు పాసైన తర్వాత, ఇక్కడ కూడా పాస్ చేయించి గవర్నర్‌గారికి పంపడానికి ఆ బిల్లు మన ముందుకు వస్తుంది. దానిపై మనం కూడా చర్చించాలి. చర్చించకుండా ఊరకే పంపడం బాధ్యతారాహిత్యం అవుతుంది కాబట్టి దానిపై చర్చించి, ముందు వచ్చే అప్రాప్రియేషన్ బిల్లుల్లో, బడ్జెటులో, పద్దుల్లో మార్పులు తీసుకొచ్చి, ఫలానా శాఖలకి బడ్జెటు పెంచడం కానీ, తగ్గించడం కానీ చేయవలసిన బాధ్యతను ప్రభుత్వానికి తెలియజేసినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు రజ్వీ గారు మాట్లాడుతూ – ఆసరా పెన్షన్లలో ఇంకా కొంత మంది కవర్ కాలేదన్నారు. 'Aasara' Pension, may be everybody is covered in it, except one sector i.e. 'Single Ladies'. As regards 'Single Ladies' even the Hon'ble Chief Minister has taken a decision to include them under the scheme. (Pointing towards Sri Syed Altaf Hyder Razvi) I do not know which sector has been ignored by the Government. Perhaps, everybody is covered under the 'Aasara' Pension scheme Some rules are created and according to those Rules, they are providing the benefit. Aasara pension is one such benefit which this Government is providing. There is no parallel scheme. Everybody has appreciated and if at all anybody is left over, we request the Hon'ble Finance Minister to include such left over category people. ఎవరైనా కవర్ కాకుండా ఉంటే వాళ్ల విషయాన్ని ఇక్కడే ఉన్న ఆర్థికశాఖా మంత్రి గారి దృష్టికి తీసుకురండి, దయచేసి వాళ్లను కూడా ఇన్‌క్లూడ్ చేయాలని గౌరవ ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను.

నా తరఫున కొన్ని చిన్న చిన్న సూచనలు చేస్తున్నాను, ఇప్పుడు దాన్ని మార్చమని చెప్పడం లేదు. ఎమ్మెల్సీలు మ్యాచింగ్ గ్రాంటు ఇస్తే దానికి నాలుగింతలు జోడించి ఇస్తామని విద్యాశాఖా మంత్రిగారు మాకు చెప్పారు. ఒక్క భూపాల్‌రెడ్డి గారికి మాత్రమే ఆ అదృష్టం దక్కింది. మిగతా సభ్యులం చాలా మంది అడిగాం. యస్‌డియఫ్ క్రింద ఒక కోటి రూపాయలు తెచ్చుకోండి, మిగతాది మేము ఇస్తామన్నారు. మరి మాకు యస్‌డియఫ్ రావడం లేదు. రూ.2కోట్లు మేమే ఇస్తామని ఆఫర్ ఇచ్చాం, అది వీలు లేదన్నారు. ఇటువంటివి ఎందుకు వస్తున్నాయో వారితో చర్చించండి. ఎందుకంటే విద్యాశాఖలో చాలా లోపాలున్నాయి, ఎన్నో అవసరాలు తీర్చబడకుండా చాలా కాలం నుంచి ఉన్నాయి. వాటిని తీర్చడానికి కనీసం ఇలాగైనా ఉపయోగపడుతుందని అనుకున్నాం. వాళ్లే ముందు ఆఫర్ చేశారు, మేము అడిగిన తర్వాత మళ్లీ ఇలా చెబుతున్నారు. తర్వాత ఏమైందో మాకు తెలియదు. ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకొస్తున్నాం.

ఇంకొక విషయం మిత్రులు మాట్లాడుతూ సభ దృష్టికి తీసుకొచ్చారు. బడ్జెట్ ఒకటి రూపొందిస్తున్నారు, ఖర్చు తక్కువ అవుతోందన్నారు. బడ్జెట్లో చాలా రెవెన్యూ రిసీట్స్ స్పెక్యులేటివ్ ఉంటాయి. If the speculations do not realise, it is bound to go short. ఎందులో సరైన రిసీట్స్ రావడం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వస్తుంది. ప్రభుత్వం దాని మీద ప్రత్యేకమైన చర్యలు తీసుకొని, అది రిపీట్ కాకుండా చూస్తారని ప్రత్యేకంగా ఆశిస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడిన గౌరవ సభ్యులు షబ్బీర్ అలీ గారు, రజ్వీ గారు, రామచంద్రరావు గారు, యాదవరెడ్డి గారు అనేక సూచనలు, సలహాలు చేశారు. కొన్ని సందేహాలు కూడా వారు వెలిబుచ్చారు. బడ్జెట్‌పై సమాధానం చెబుతున్న సందర్భంలోనే, ఈరోజు షబ్బీర్ అలీగారు ఏవైతే లేవనెత్తారో వాటికి సమాధానం చెప్పడమైంది. పదే పదే గత మూడు బడ్జెట్ల సందర్భంగా.. ఆర్.ఇ.(రివైజ్డ్ ఎస్టిమేట్స్)కి, బి.ఇ.(బడ్జెట్ ఎస్టిమేట్స్) కి చాలా వ్యత్యాసం ఉంది, వాస్తవానికి వచ్చే

సరికి చాలా వ్యత్యాసం ఉందని వారు ఏదైతే చెప్పారో అవన్నీ కూడా బడ్జెట్ సందర్భంగా మనం చర్చించుకున్నాం. వేరే రాష్ట్రాలకు సంబంధించి ఆర్.ఇ.కి, బి.ఇ.కి మధ్య 15, 16 శాతం వ్యత్యాసం ఉంటే, మన రాష్ట్రంలో కొంచెం ఎక్కువగా ఉందని గౌరవ సభ్యులు రామచంద్రరావు గారు చెప్పారు. మన దగ్గర కూడా 15, 16 శాతం కంటె ఎక్కువ తేడా లేదు. గౌరవ సభ్యులకు తెలుసు, ప్రొజెక్టెడ్ బ్యాలెన్స్ షీట్లే ఉంటాయి, ప్రొజెక్టెడ్ బడ్జెట్ రూపకల్పన తప్ప అక్యురేట్‌గా ఉండే ఆస్కారం ఉండదు. తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం కాబట్టి అనేక రకాల సమస్యలు, అనేక రకాల వర్గాల ప్రజలు ... మా సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశలతో ఉన్నారు కాబట్టి, ఆ ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తపనలో భాగంగా ఇవన్నీ పెట్టుకునే ప్రయత్నం చేశామే తప్ప ఎక్కడా కూడా మసిపూసి మారేడు కాయ చేయాలనే కాన్సెప్ట్ గానీ, ఈ గ్యాప్ ఎక్కువగా పెట్టుకుంటే లాభం వస్తుందనే కాన్సెప్ట్ ఎక్కడా లేదు.

మొదటి రెండు బడ్జెట్ల సందర్భంగా, భూముల అమ్మకాల ద్వారా కొంత వస్తుందని ఆశించాం, రాలేదు. రాష్ట్రం విడిపోయిన సందర్భంగా మనది కొత్త రాష్ట్రం కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా ఆనాడు విభజన చట్టంలో కొంత సాయం చేస్తుందని ఆశించాం, అది కూడా పెద్దగా జరగలేదు. మన రాష్ట్రంలో అనుకున్న దాని కంటే యస్ఓటిఆర్(స్టేట్ ఓన్డ్ ట్యాక్స్ రెవెన్యూస్) కానీ, ఇతరత్రా ఆదాయాలు గొప్పగా ఉండడంవల్ల, ఏదైతే ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నపుడు మన బి.ఇ –ఆర్.ఇ. కి మధ్య తేడా ఉందని అంటున్నారో, అది లేకుండా ఫుల్‌ఫిల్ అయ్యాం. నిజంగానే భూముల అమ్మకాలు జరిగి ఉంటే, కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో పెట్టిన ప్రకారం సహాయం చేసి ఉంటే పరిస్థితి మరింత మెరుగ్గా ఉండే ఆస్కారం ఉండేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రైతుల రుణ మాఫీ విషయంలో తప్పకుండా గతంలో మేము ప్రామిస్ చేసినట్లుగా ఈ సంవత్సరం ఏప్రిల్/ మే మాసంలోనే ఫైనల్ ఇన్‌స్టాల్‌మెంటు పే చేస్తున్నాము కాబట్టి, ఏ బ్యాంకులైతే మనం ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా వడ్డీని వసూలు చేశాయో, ఆ వడ్డీ మొత్తాన్ని కూడా తప్పకుండా తెలంగాణ ప్రభుత్వమే కడుతుంది. మనం కట్టడం ద్వారా ఈ సంవత్సరం రూ.17వేల కోట్ల రుణం మాఫీ చేయించి ఆ రైతులకు రుణ విముక్తి సర్టిఫికేట్లు కూడా ఇస్తామని మనవి చేస్తున్నాను. బడ్జెటులో ఏమీ పెట్టలేదన్నారు. అది కాదు, కొంత పెట్టుకున్నాం, గతంలో ఇచ్చిన దాంట్లో కొంత సేవింగ్ ఉంది కాబట్టి, ఆ సేవింగ్స్‌తోబాటు మేము పెట్టిన రూ.354కోట్లతో అది సరిపోతుందని మేము భావిస్తున్నాం. యస్‌సిపి, టియస్‌పి నుంచి కొంత పెట్టుకున్నాం. అది కనబడకపోవచ్చు, దాని వల్ల వ్యవసాయానికి గత బడ్జెటు కంటె ఇప్పుడు తక్కువ కేటాయింపులు చేశారన్నారు. యస్‌సిపి నుంచి కొంత, టియస్‌పి నుంచి కొంత యాడ్ చేసుకోకపోవడం వల్ల వారికి అది తక్కువ కనిపిస్తోంది. యస్‌సిపి నుంచి కొంత, టియస్‌పి నుంచి కొంత యాడ్ అయితే పోయిన సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎక్కువ కేటాయింపులు చేశామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎలక్ట్రిసిటీ విషయంలో పదే పదే వారు చెబుతున్నదేమంటే – ఆనాటి యుపిఏ సర్కార్ కావచ్చు, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు, మేము ముందస్తుగా కొన్ని చర్యలు చేపట్టడం వల్ల, రాష్ట్రంలో భూపాలపల్లిలో మేము పెట్టిన 500x2=1000 మెగావాట్లు కావచ్చు, జైపూర్‌లో 600x2=1200 మెగావాట్లు కావచ్చు, మొత్తం 2200 మెగావాట్లు అందుబాటులోకి రావడం, ఈరోజు దేశవ్యాప్తంగా పవర్ సర్‌ప్లస్ కావడం ... వీటన్నింటి వల్ల మీరు అఛీవ్ చేయగలిగారని చెప్పారు. అందులో కొంతమేరకు వాస్తవం ఉండవచ్చు. కానీ ఈరోజు రూ.12వేల కోట్లు ఖర్చు పెట్టి 400కెవిఏ, 132/33 కెవిఏ,220/132కెవిఏ సబ్‌స్టేషన్స్ పెట్టడం, లేదా పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం, అడిగిన రైతులందరికీ కనెక్షన్స్ ఇవ్వడం .. ఇవన్నీ చేయగలిగి ఒక గంట వ్యవధి లేకుండా రైతాంగానికి తొమ్మిది గంటల పాటు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ని అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా చేయగలుగుతున్నాం.

తమకు తెలుసు, పరిశ్రమల విషయంలో కంటిరెప్పపాటు కూడా కరెంటు పోకుండా ఇస్తున్నాం. ఆనాడు గ్రామీణ ప్రాంతాలలో కేవలం రాత్రిపూట అన్నం తినే సమయంలోనే కరెంటు ఉండేది. 24 గంటలలో ఏ ఐదారు గంటలు మాత్రమే కరెంటు ఉండే వాతావరణం ఉండేది. కానీ ఈరోజు పట్నం కావచ్చు, పల్లెటూరు కావచ్చు, అన్ని చోట్లా 24 గంటలపాటు కరెంటు ఇస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొని స్ట్రీమ్‌లైన్ చేయడం వల్ల ఇదంతా సాధ్యమైందే తప్ప, ఊరకే ఏ ప్లాన్ చేయకుండా వచ్చింది, మావల్లే వచ్చిందనే భావన ఏదైతే వాళ్ళకు ఉందో అది అర్ధసత్యమని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నేను ఎలక్ట్రిసిటీ బాగా ఇచ్చారనే అప్రిషియేట్ చేశాను. అయితే అదే సందర్భంలో మేము చేసిన విషయం కూడా చెబితే బాగుండేదని అన్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): میں کیا بولا ،حکومت تلنگانہ آنے کے چھ مہینے کے بعد پاور میں domestic میں ہونے دو یا industries میں ہونے دو، بہت اچھا کام کیے ہم اس کے ساتھ ساتھ ہمارا achievement بھی بولے تو اچھا رہتا بولا میں۔ مگر میں نے criticize نہیں کیا۔

جناب ایٹلا راجیندر (Janab Eatala Rajender): میں بولا نہ صاحب ابھی۔

అధ్యక్షా, ఈసారి విద్యుత్ కోసం కేటాయించిన నిధులు గతం కంటె తక్కువ ఉన్నాయని, డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి, మీరెలా వాటికి సపోర్టు చేస్తారని అడిగారు. ఈరోజు ప్రభుత్వం తన మీదవేసుకొని వాటికి రూ.9వేల కోట్ల భారాన్ని తగ్గించింది. డిస్కంలు ప్రతి సంవత్సరమూ వడ్డీ రూపంలో కట్టవలసిన దాంట్లో వచ్చిన రూ.900 కోట్ల సేవింగ్స్ ప్లస్ బడ్జెట్ కేటాయింపులు కలుపుకుంటే, రూ.5వేల కోట్ల పైచిలుకు వాళ్లకి సబ్సిడీ ఇస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రైతాంగానికి ఇస్తున్న విద్యుత్‌కి సంబంధించి మీటర్లు ఫిట్ చేసి, ఉచిత కరెంటు పథకాన్ని వాపసు తీసుకుందామనే భావన తెలంగాణ ప్రభుత్వానికి లేదు. తెలంగాణ రైతాంగానికి తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ని ఇప్పుడు ఎలా అందిస్తున్నామో రాబోయే కాలంలో కూడా అదేవిధంగా అందించే సంకల్పం ఉంది తప్ప అందులో ఎక్కడా కూడా డీవియేషన్ లేదని మనవి చేస్తున్నాను.

పవర్ సర్ప్లస్ అయిన తర్వాత, uninterrupted power supply ఎలాగైతే ఇళ్లకి, పరిశ్రమలకి ఇస్తున్నామో అదే విధంగా రైతులకు కూడా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆలోచిస్తున్నాం. ఇప్పటికిప్పుడు దాని మీద పూర్తి పాలసీ డిసైడ్ చేయలేదు. ఒకనాడు కరెంటు అంటేనే రాత్రి పూట ఇచ్చేది. ఆరోజు ఏ యువకుడు కూడా మధ్యరాత్రి పూట ఇంటి దగ్గర ఉండే అవకాశం లేకుండె. పాములు కరచి చచ్చిపోయిన వాళ్లు, కరెంటు షాక్ కొట్టి చచ్చిపోయిన వాళ్లు, రాత్రి పూట పొలానికి పోతుంటే నక్సలైట్లని చెప్పి తీసుకుపోయి కాల్చి చంపిన సందర్భాలు మనం అనేకం చూశాం. ఈరోజు ఆ దుస్థితి లేదు. బాజాప్తు ఎప్పుడంటే అప్పుడు భార్యాభర్తలు పొలం దగ్గరకి పోయినా కరెంటు ఉంటుందనే ఆత్మవిశ్వాసం కల్పించే పనిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. తప్పకుండా అది జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డబుల్ బెడ్రూం ఇళ్ల గురించి సభ్యులు మాట్లాడారు. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈవిషయం గురించి వివరంగా చెప్పారు. దీంట్లో దాపరికం ఏమీ లేదు. వెయ్యి కోట్లు బడ్జెటులో కేటాయించాం. కేంద్ర ప్రభుత్వం కూడా రూ.1.50లక్షల చొప్పున పేదవాళ్ల ఇళ్లకోసం ఇస్తామని కమిట్ అయి ఉన్నది. ఆల్‌రెడీ హడ్కో బ్యాంకు నుంచి రూ.13వేల కోట్లకు యంఓయు చేసుకున్నాం. రూ.7వేల కోట్ల పైచిలుకు ఇప్పటికే లోను వచ్చింది. మిగతా మొత్తం కూడా తీసుకుంటున్నాం. అర్బన్ ఏరియాలో ఒక లక్ష ఇళ్లు, గ్రామీణ ప్రాంతంలో ఒక లక్ష ఇళ్లు, మొత్తం రెండు లక్షల ఇళ్లను ఈ సంవత్సర కాలంలో కట్టి పేదవాళ్లకు అందించాలనే సంకల్పం ఉంది. జిహెచ్‌యంసి ఎన్నికల సందర్భంగా కొన్ని కట్టి, ఫలితాలు పొందారు, మళ్లీ మరచిపోయారని అంటున్నారు. ఎప్పుడూ మరచిపోయే ఆస్కారం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కెజి టు పిజి విషయంపై గౌరవ సభ్యులు షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, సియం గారి ఉపన్యాసం విన్నామన్నారు. సియం గారు మాట్లాడి ఉంటే దాన్ని మళ్లీ elaborate చేసి చెప్పను. ఒకటి మాత్రం సత్యం. అంగన్‌వాడీ సెంటర్లో పిల్లలను యల్‌కెజి నుంచి మొదలుపెట్టి మూడో తరగతి వరకు గొప్పగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో నామిన్‌క్లేచర్ మార్చి అంగన్‌వాడీ కార్యకర్తలను టీచర్లుగా మార్చాం. వాళ్ల జీతభత్యాలను రూ.10500లకు పెంచాం. అక్కడ భోజనంతో సహా న్యూట్రిషన్‌కి సంబంధించినవన్నీ ఇస్తున్నాం. నాలుగో క్లాసు నుంచి మొదలుపెట్టి ఇంటర్మీడియట్ వరకు, జాయిన్ అయ్యే విద్యార్థులు యస్సీలు కావచ్చు, యస్టీలు కావచ్చు, దాదాపు 464 రెసిడెన్షియల్ స్కూల్స్ ఓపెన్ చేశాం. దానికి తోడుగా ఇప్పటికే గర్ల్స్ కోసం 30 రెసిడెన్షియల్ కళాశాలలను ఈరోజు ఓపెన్ చేశాం. దీంతోబాటు ఎక్కడెక్కడైతే రెవెన్యూ డివిజన్లున్నాయో, ఆ రెవెన్యూ డివిజన్లలో ఇప్పుడు ఎలాగైతే ఉమెన్ రెసిడెన్షియల్ కాలేజీలు ఓపెన్ చేసుకున్నామో, అలాంటి కాలేజీలే మిగతా చోట్ల ఓపెన్ చేసుకొని, ఏవైతే విశ్వవిద్యాలయాలు, పిజి కాలేజీలు నడుస్తున్నాయో, వీటికి అనుసంధానం చేసుకొని అంగన్‌వాడీ టు విశ్వవిద్యాలయం వరకు దీన్ని కోఆర్డినేట్ చేసుకొని, గొప్పగా ఇంప్రూవ్ చేసుకోవాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**5.00 సా.** గౌరవ ఎల్.ఓ.పి. గారు వైద్య రంగాన్ని ప్రస్తావిస్తూ, మండల కేంద్రాల్లో 30 పడకల ఆసుపత్రి, శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రి, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామని ప్రభుత్వం ప్రామిస్ చేసిందని అన్నారు. మాకు ఆ సంకల్పం ఉంది. చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఇప్పటికే అంచెలంచెలుగా అనేక మండలాలు నాకు తెలిసి దాదాపు 60 మండలాలకు పైబడి 30 పడకల ఆసుపత్రులు శాంక్షన్

చేసుకున్నామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా నియోజకవర్గాల్లో కూడా 100 పడకల ఆసుపత్రులు శాంక్షన్ చేసుకొని నిర్మాణం చేసుకుంటామని తెలియజేస్తున్నాను. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకి తోడుగా మూడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అదేవిధంగా కరీంనగర్‌లో కూడా ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పెట్టుకున్నామని తెలియజేస్తున్నాను. మేము ఏదైతే చేస్తామని వాగ్దానం చేశామో, వాటిని అంచెలంచెలుగా పూర్తి చేస్తామని, ఎక్కడా కూడా ఎవరికీ ఎటువంటి అనుమానాలు ఉండవలసిన అవసరం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

బిసి ఫెడరేషన్స్‌కి నిధులు కేటాయించలేదని అంటున్నారు. అధ్యక్షా, సాగర్ ఫెడరేషన్, నాయి బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులు, మత్స్యకారులు, వడ్డెర ఫెడరేషన్, కుమ్మరి, శాలివాహన ఫెడరేషన్, బట్రాజు ఫెడరేషన్, కృష్ణబలిజ ఫెడరేషన్, వాల్మీకి బోయ ఫెడరేషన్, కల్లు గీత కార్మికుల ఫెడరేషన్ లాంటి అన్నింటికీ సముచిత ప్రాధాన్యత ఇవ్వడం కోసం గతంలో రూ.2,350కోట్లు కేటాయిస్తే, ఈ దఫా రూ.5,100కోట్లు కేటాయించడమే కాకుండా ఎం.బి.సి. అనే ఒక కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి రూ.1000కోట్లు కేటాయించుకోవడం జరిగింది. ఏ కార్పొరేషన్‌కి అయినా నిధులు సరిపోకపోతే ఆ రూ.1000కోట్ల నుండి కేటాయించుకోవడం జరుగుతుందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈమధ్య చూస్తే, విశ్వబ్రాహ్మణులకు నిధులు కేటాయించలేదని మామీద దండయాత్ర చేస్తున్నారు. ఎవరికి కూడా అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు.

ఈ సంవత్సరం బి.సి.లకి ఒక స్వర్ణయుగం లాంటిది. కాబట్టి, మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్ర చరిత్రలో అణగారిన వర్గాలకి, మరీ ముఖ్యంగా బి.సి. వర్గాలకి ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఖర్చు పెడుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తూ, దానిని అప్రిషియేట్ చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ వారు చేసిన చట్టానికంటే కూడా ఇప్పుడు మరింత మాడిఫై చేసుకొని, న్యాయం చేసే పద్ధతిలో ఒక గొప్ప చట్టాన్ని తీసుకువచ్చాం. దానికి సంబంధించి ఎవరికి అనుమానం ఉండాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారి భాషలో చెప్పాలంటే, గ్రామీణ ప్రాంతాలకి పోయినప్పుడు ఏ మనిషిని అడిగినా, అతి కడు బీదరికంలో ఉన్నవారు ఎవరంటే, హరిజనులని చెబుతారు. కాబట్టి, వాళ్ల బ్రతుకులు బాగుపడకుండా వారు పైకి రాకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదు. కాబట్టి, వారి విషయంలో వారికి సబ్ ప్లాన్ నిధులే కాకుండా ప్రభుత్వానికి ఏదైనా అదనపు ఆదాయం గనుక వస్తే ఆ వర్గాల కోసం మరింత నిధులు కేటాయించుకొని ఖర్చు పెట్టుకునే కార్యక్రమం ఉంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఇన్వెస్ట్‌మెంట్‌లో మన రాష్ట్రం 6వ స్థానంలో ఉందని గౌరవ ఎల్.ఓ.పి. గారు అన్నారు. ఇన్వెస్ట్‌మెంట్‌లో 6వ స్థానం కావచ్చు, ఐటిలో 4వ స్థానం కావచ్చు. కానీ, రాబోయే కాలంలో ఇండస్ట్రియల్ పాలసీలో కావచ్చు, నీటిని అందజేయడంలో కావచ్చు, భూముల కేటాయింపుల్లో కావచ్చు, విద్యుత్ విషయంలోగానీ, మ్యాన్ పవర్ విషయంలోగానీ రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకంటే కూడా ముందు భాగంలో నిలిచే ఆస్కారం ఉందనే ఆశాభావంతో ఉన్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఎల్.ఓ.పి. గారు మాట్లాడుతూ, ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రామిస్ చేశామని అన్నారు. అధ్యక్షా, ఇప్పటికే పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా 18,974 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా 12,354, విద్యుత్ శాఖలో 2,681, సింగరేణిలో 4,500, టిఎస్ఆర్టిసిలో-3,950, మొత్తం కలిసి 42,459 ఉద్యోగాలు ఇప్పటికే ఇవ్వడం జరిగిందనీ, ఇంకా కొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయని, తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ హయాంలో ఉద్యోగుల విషయంలో ఏ కాంట్రాక్టు వ్యవస్థ అయితే కొనసాగిందో, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ అయితే కొనసాగిందో వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా వారినుండి వెట్టి చాకిరి చేయించుకున్న చరిత్ర తమకు తెలుసు.

కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వారూ మనుషులే వారితో వెట్టిచాకిరి చేయించుకోవద్దు, ఈరోజుల్లో హైదరాబాద్ లాంటి నగరంలో జీవించాలంటే కనీసం రూ.5,000/- చెల్లించాల్సి వస్తుందనే ఆలోచనతో మొట్టమొదటిసారిగా వారు ఎవరూ కోరకుండానే వారి జీతాలను రూ.6,700/- ఉన్నదానిని రూ.12,000/-లకి పెంచడం జరిగింది, రూ.7,900/- నుండి రూ.15,000/-లకి పెంచడం జరిగింది, రూ.10,900/-లు ఉంటే 17,500/-లు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా Junior Lecturersకి రూ.18,030/- ఉంటే దానిని రూ.27,000/-లకి పెంచుకోవడం జరిగింది, Polytechnic Lecturersకి రూ.19,050/- ఉంటే దానిని రూ.28,500/-లకి పెంచుకోవడం జరిగింది, Degree College Lecturersకి రూ.20,680/- ఉంటే దానిని రూ.31,050/-లకి పెంచుకోవడం

జరిగింది, విద్యా వాలంటీర్లకి రూ.5,000/- నుండి రూ.8,000/- లకి పెంచడం జరిగింది. హోంగార్డులకి రూ.9,000/- నుండి రూ.11,000/-కి పెంచుకోవడం జరిగింది. అలాగే రెవెన్యూ అసిస్టెంట్లకి రూ.6,620/- నుండి రూ.10,500/-కి పెంచుకోవడం జరిగింది. అంగన్‌వాడీ టీచర్లకి రూ.7,000/- నుండి రూ.10,000/-కి పెంచుకోవడం జరిగింది. హెల్పర్లకి రూ.4,500/- నుండి రూ.6,000/-కి పెంచుకోవడం జరిగింది. ఇట్లా అనేక వర్గాలకి పెంచుకోవడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ హయాంలో 20, 25 సంవత్సరాల కాలంపాటు కంటింజెంట్ ఎంప్లాయిస్‌కి ఇచ్చిన జీతం కేవలం రూ.1623/- దానిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.4,000/-లకి పెంచడం జరిగింది. Special Police Officersకి రూ.10,000/- నుండి రూ.20,000/-కి పెంచడం జరిగింది. ఇట్లా అనేకం ఉన్నాయి. అందువల్ల మమ్మల్ని పదే, పదే మూడేండ్లు గడుస్తోంది మీరు ఏమి చేస్తున్నారనే మాట మాట్లాడుతున్నారు. అది అనడానికి వారికి నోరు రావద్దనీ, అట్లాంటి మాటలు మాట్లాడవద్దని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, 2019వ సంవత్సరం లోపు లక్ష ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నాము. కాబట్టి, మిగతా ఉద్యోగాలను కూడా అంచెలంచెలుగా ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం తప్పకుండా మా నిరుద్యోగ బిడ్డలకి ఇచ్చుకుంటామని చెప్పి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే ఇతర దేశాల్లో బ్రతికేందుకు దుబాయ్, గల్ఫ్‌లాంటి దేశాలకి వెళ్తున్న వారి శవాలు తిరిగి వస్తున్నాయి. కానీ, దౌర్భాగ్య పరిస్థితి ఏమంటే అమెరికా లాంటి దేశాలకి వెళ్లినా కూడా శవాలు వస్తున్న పరిస్థితి వచ్చింది. అలాగే, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఏ ప్రాంతానికి, ఆ ప్రాంతంలో మాకు ఉద్యోగాలు రావాలనే భావన ప్రజ్వరిల్లుతోంది. కాబట్టి, తెలంగాణ రాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనే సంకల్పంతోనే గ్రామీణ ప్రాంత వృత్తులకి సపోర్టు చేసిన విషయాన్ని మనం మరచిపోవద్దు.

అందుకనే, ఒకవైపు గల్ఫ్ దేశాలకు పోయేవారిని, ఇతర దేశాలకి పోయేవారిని కొంత ఎడ్యుకేట్ చేస్తూ, వారికి కొన్ని సౌకర్యాలు కల్పిస్తూ, వారు ఇతర దేశాలకి వెళ్లకుండా మన దగ్గరనే వారి కాళ్లమీద వారు బ్రతికేవిధంగా చర్యలు చేపట్టేదాంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తమరిద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ కావచ్చు, సర్ సిల్క్ కంపెనీ కావచ్చు, వరంగల్‌లోని రేయాన్స్ ఫ్యాక్టరీ కావచ్చు ఇవన్నీ మూతపడ్డ మాట వాస్తవం. అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా కొన్ని వందల సంఖ్యలో మూతపడ్డ మాట వాస్తవం. కానీ, సర్ సిల్క్ కంపెనీ తెరిపించడానికి, కమలాపూర్ రేయాన్స్ కంపెనీని తెరిపించడానికి, అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీని రివైవ్ చేసుకోవాలనే సంకల్పంలో భాగంగా అక్కడ ఉన్నటువంటి నిలువల్ని కూడా పిడిఎస్ ద్వారా షుగర్ కొనుక్కొని రైతాంగానికి డబ్బులు చెల్లించిన విషయం తమరికి తెలుసు. అయినా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పారు. ఒకవేళ రైతాంగం గనుక కో-ఆపరేటివ్ సెక్టార్‌లాగా నడుపుకోడానికి ముందుకు వస్తే, ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసి, వారికి అవసరమైతే వర్కింగ్ క్యాపిటల్ ఇచ్చి సపోర్ట్ చేస్తామని చెప్పారు. అందుకోసం తప్పకుండా రైతాంగం ముందుకు వస్తారని ఆశిస్తున్నాము. ఒకవేళ ముందుకు రాకపోతే ఏమి చేయాలో రాబోయే కాలంలో నిర్ణయించుకుంటామని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా మహిళలకు ఇచ్చేటటువంటి పావలా వడ్డీ విషయంలో కొంత బకాయిలు ఉన్నమాట వాస్తవం. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇచ్చే బకాయిలు ఇప్పటికే ఇస్తున్నాము, మిగిలిన వాటిని కూడా చెల్లిస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు రజ్వీ గారు మాట్లాడుతూ, కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి, పాత జిల్లాలో డిడిఆర్‌సిలు ఉండేవని అన్నారు. తప్పకుండా డిడిఆర్‌సిలు అన్ని జిల్లాల్లో పెట్టుకొని మంత్రుల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారవేదికలుగా జిల్లాల్లో ఉంటాయి కాబట్టి తప్పకుండా చేసుకుంటాము.

పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఎండా కాలం వస్తుంది కాబట్టి, ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉత్పన్నం అయినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, ఎలా నిధులు కేటాయించుకొని ఆ సమస్యల నుండి బయటపడాలో ఆలోచించుకొని బయటపడతాము. గతంలో త్రాగునీరు ట్రాన్స్‌పోర్ట్ చేసిన వారికి కూడా నిధులు చెల్లించి మళ్లీ ఈ ఎండాకాలం కొరకు అన్ని రకాలుగా సమాయత్తం అవుతామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

జి.ఎస్.టి. వస్తుంది, మరి మన పరిస్థితి ఏమిటని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. జి.ఎస్.టి. ఒకే దేశం-ఒకే పన్ను విధానంతో వస్తుంది. ఇప్పటివరకు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క వస్తువు మీద ఒక్కొక్క ధర ఉండడం వల్ల వస్తువులంతా కూడా బ్లాక్ అయ్యేది. ట్రాన్స్‌పరెన్సీ పెంచాలని Tax Aviation తగ్గించాలని, వ్యాపార వర్గాలకి కొంత విశ్వాసం కల్పించాలనే సంకల్పంతో ఏ జి.ఎస్.టి. చట్టాన్ని అయితే అడాప్ట్ చేసుకుంటున్నామో అందులో తెలంగాణ రాష్ట్ర

ప్రభుత్వం ఖరాఖండిగా ఒక నాలుగు విషయాలు చెప్పింది. ఒకటి-సామాన్య ప్రజానీకం మీద భారం పడకుండా ఉండాలనే పద్ధతి, రెండు-రాష్ట్రాల హక్కులు కాలరాయకుండా ఉండాలి, మూడు-కేంద్రమైనా, రాష్ట్రమైనా ఎఫెక్టివ్‌గా ట్యాక్స్ వసూలు చేసే పద్ధతి, నాలుగు-ట్యాక్స్‌లు పెంచకుండానే ఎగవేతదారులని కొంత కట్టడి చేయడం ద్వారా ఆదాయం పెంచుకోవాలి.

అన్ని రాష్ట్రాలు కూడా ఇవే పద్ధతుల్లో ఉన్నాయి కాబట్టి, కేంద్రం కూడా అదే పద్ధతిని అడాప్ట్ చేసుకుంటామని చెప్పింది. జి.ఎస్.టి. అమలు పరిచే క్రమంలో ఒకవేళ ఏ రాష్ట్రానికైనా నష్టాలు వస్తే, ఐదు సంవత్సరాల వరకు ఆ కాంపెన్‌సేషన్ ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది. దానిని బాజాప్తా చట్టంలో కూడా పెట్టింది. ఆ నిధులు ఎక్కడి నుండి వస్తాయనేది కూడా చూసుకోవడం జరిగింది. అందులో ఈ consuming States ఏవైతే ఉన్నాయో వారికి నష్టం వచ్చే ఆస్కారం లేదు. ఏ రాష్ట్రాలైతే production States ఉన్నాయో, ఆ రాష్ట్రాలకి కొంత నష్టం వచ్చే ఆస్కారం ఉంది. కాబట్టి, ఆ రాష్ట్రాలకి కొంత ఇబ్బంది ఉంటుంది. కానీ, మనలాంటి రాష్ట్రం కొంత production Stateగా ఉంది, కొంత consuming Stateగానూ ఉంది. అలాగే మన ట్యాక్స్ గ్రోత్ 16, 17శాతం ఉంది. కాబట్టి, 14శాతానికంటే తక్కువ కలెక్షన్ ఏ రాష్ట్రాల్లో వస్తుందో, ఆ రాష్ట్రాలకి తప్పకుండా కేంద్ర ప్రభుత్వం కొంత కాంపెన్‌సేషన్ ఇస్తుంది. కానీ, తెలంగాణ రాష్ట్రానికి 16, 17శాతం వచ్చే ఆస్కారం ఉంది. కాబట్టి, మనకు కాంపెన్‌సేషన్ కూడా వచ్చే ఆస్కారం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. జి.ఎస్.టి. అమలు తరువాత మన రాష్ట్ర ఆదాయంలో పెద్దగా మార్పు ఉండదని ఊహిస్తున్నాము.

అలాగే హైదరాబాద్‌లోని పాత నగరంలో చార్మినార్, మక్కా మసీదు లాంటి కొన్ని పవిత్రమైన స్థలాలున్నాయి. పాత నగరంలో పర్యాటక అభివృద్ధి కొరకు అన్ని రకాలైన చర్యలు చేపడుతాము. మురికి కంపుగా మారిపోయినటువంటి మూసీ నదిని ప్రక్షాళన చేసుకొంటామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ ఎన్.రామచంద్ర రావు గారు విశ్వ విద్యాలయాల్లోని స్టాఫ్ కొరత గురించి మాట్లాడారు. వాస్తవంగా దేశ వ్యాప్తంగా అదే పరిస్థితి ఉంది. వాస్తవంగా విశ్వ విద్యాలయాలు బాగుపడకుండా రాష్ట్రాలు గానీ, దేశాలు గానీ బాగుపడవు. కానీ, ఆ విశ్వ విద్యాలయాల్లో జీత భత్యాలు పెరిగి, పెరిగి దాదాపు ఒక్కొక్కరికీ రెండున్నర లక్షలు, మూడు లక్షల వరకు అవడంతో ఆ విద్యాలయాలకి సరైన నిధులు లేకపోవడం వల్ల ఆ ఒక్క ప్రొఫెసర్‌కి చెల్లించే జీతంలో నలుగురు ప్రొఫెసర్లను తీసుకోవచ్చనే ఆలోచనతో ఉండడంతో విశ్వవిద్యాలయాలు ఈరోజు ఒక రకంగా చెప్పాలంటే అవి కేవలం దళిత వర్గాలకు మాత్రమే నిలయంగా మారిపోయాయి. ఒకనాడు ఈ విశ్వ విద్యాలయాలు గొప్ప కేంద్రాలుగా ఉండేటివి. కానీ, ఇప్పుడు ఈ డీమ్‌డ్ విశ్వ విద్యాలయాలు, ప్రైవేటు విశ్వ విద్యాలయాలు వచ్చిన తరువాత ఇవన్నీ ఉన్న వారివి అయిపోయాయి. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు మాత్రం లేనివారివిగా, అణగారిన వర్గాల నిలయాలుగా మారిపోయిన మాట వాస్తవం. కాబట్టి, ఆ విశ్వ విద్యాలయాలను బాగు చేసుకోవాలనే ఆలోచనలో భాగంగా ఈ దఫా రూ.420కోట్లు కేటాయించుకోవడం జరిగింది. ఈ నిధులు గతానికంటే ఇప్పుడు మౌలికవసతులు పెంచుకోడానికి, lecturersని అపాయింట్‌మెంట్ చేసుకోడానికి కేటాయించుకున్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, గురుకులాల్లో ఉపాధ్యాయుల పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఎంపిక చేస్తున్నారని అంటున్నారు. కానీ, టెంపరరీగా ఏదైనా చేసుకుంటే చేసుకుంటాము గానీ అలాంటిదేమీ లేదు. ఒక్కొక్క సంవత్సరం కొన్ని, కొన్ని తరగతులు పెంచుకొంటూ వెళ్తున్నాము. కాబట్టి, తరగతులు పెరిగినా కొద్దీగా ఉపాధ్యాయుల సంఖ్య పెంచుకుంటూ వెళ్లాలని ఆలోచిస్తున్నాము. అందుకే ఈ సంవత్సరం 8వేల మంది ఉపాధ్యాయులని, వచ్చే సంవత్సరం 8వేల మంది ఉపాధ్యాయులని అంచెలంచెలుగా పర్మనెంట్ రిక్రూట్‌మెంట్ చేసుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, గంజాయి, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలను నామ రూపాలు లేకుండా తొలగించాలని అన్నారు. వాటి విషయానికి వస్తే యువకులు గుంపులు, గుంపులుగా రాత్రిపూట మత్తు పదార్థాలు రవాణా చేస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు సిటీ పోలీస్ కమీషనర్ గారికి ఆదేశాలివ్వడం జరిగింది. ఎలాగైతే గుడుంబాని అరికట్టగలిగామో, ఎలాగైతే క్లబ్బులని మూసివేయించగలిగామో, ఎలాగైతే మహిళల మీద జరిగేటటువంటి దాడులను అరికట్టగలిగామో, ఒక్క మాట చెప్పాలంటే వీటన్నింటి విషయంలో ఎఫెక్టివ్ పోలీస్‌గా తెలంగాణ పోలీస్ విభాగం ఎలాగైతే పేరు తెచ్చుకుందో అదేవిధంగా ఈ మత్తు పదార్థాల విషయంలో కూడా ఎలాంటి వారినైనా వదిలిపెట్టకుండా ఉక్కుపాదం మోపుతామని, అవసరం అయితే పి.డి. యాక్టును కూడా పెడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత బడ్జెట్ నియంత్రణ విషయంలో కేవలం Budget Estimate(BE)s, Revised Estimate(RE)s గురించే మాట్లాడుతున్నారు. బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్ గతంలో ఎంతో విచ్చలవిడిగా ఉండేది. కానీ, మేము వచ్చిన తరువాత వాటిని ఎంతో స్ట్రీమ్‌లైన్ చేయడం జరిగింది. గతంలో పి.డి. అకౌంట్స్‌లలో డబ్బులు పెట్టుకొని ఎలా మిస్‌యూజ్ చేసేవారో తెలుసు. వాటన్నింటిని కూడా ఎంతో స్ట్రీమ్‌లైన్ చేసుకోవడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్థిక శాఖలో లీకేజెస్ లేకుండా అనేక రకాలైన రిఫామ్స్ తీసుకువచ్చాము. ప్రజల ధనమంటే, ప్రభుత్వ సొమ్మంటే అదేదో ఎట్టి సొమ్ము అనుకునే స్థాయి నుండి ప్రతి పైసాకు జవాబుదారీ తనం ఉండేటటువంటి పద్ధతుల్లో ఆర్థిక శాఖను నడుపుతున్నాము. రాబోయే కాలంలో దీనిని మరింత ఎఫెక్టివ్‌గా తీర్చిదిద్దుకొని ప్రజల విశ్వాసం పొందుతాము. ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతి పైసా ప్రజలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ గొప్పగా ఉపయోగపడే పద్ధతుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని గౌరవ సభ్యులందరూ అప్రిషియేట్ చేయాలని కోరుతూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లుని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

5.20 సా. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు మాట్లాడుతూ, ఇది బ్యాలెట్ బాక్స్ బడ్జెట్ కాదు, బతుకును నిలబెట్టే బడ్జెట్‌గా ఉంటుందన్నారు. ఆ విధంగానే ఉండాలని ఆశిస్తూ, తమరి ద్వారా రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడగదలచుకున్నాను. ముఖ్యంగా సహకార వ్యవస్థ చాలా ఇబ్బందుల్లో ఉంది. ఈనాడు బడ్జెట్‌లో పెట్టినటువంటి గణాంకాలకి, దీనికి సరిపోదు. దాదాపు 53,440 సహకార సంఘాలకి 6,787 సంఘాలు మూతపడ్డాయి. ఒక్క ఖమ్మం జిల్లాలో 380, రంగారెడ్డి జిల్లాలో 728, నల్గొండ 288 సహకార సంఘాలున్నాయి. ముల్కనూరు, అంకాపూరు సహకార సంఘాల లైన్‌లో ఈ ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి సంస్కరణలు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి ఏదైనా సహాయం తీసుకొని, వీటిని బలోపేతం చేసినట్లయితే కౌలు రైతుల దగ్గర నుంచి కూడా అందరికీ మేలు జరుగుతుంది.

అదేవిధంగా small and medium enterprises కు రావలసినటువంటి రాయితీ బకాయిలు రూ.1,615 కోట్లు ఉన్నాయి. అది బడ్జెట్‌లో మెన్షన్ చేయలేదు. ఒకవైపు Ease of Doing Business లో బ్రహ్మాండంగా పారిశ్రామికీకరణ చేస్తున్నామని అంటున్నారు. ఉన్న పరిశ్రమలకు ప్రభుత్వం ఎటువంటి ప్రోత్సహకాలు అందిస్తోంది. బకాయిలు ఉన్న రూ.1,615 కోట్లు ఇచ్చే ఆలోచన ఉందా, లేదా అనేది తమరి ద్వారా అడుగుతున్నాను. మెస్ ఛార్జీలు పెంచుతున్నామని అనౌన్స్ చేసినందుకు ప్రభుత్వానికి స్వాగతం చెబుతున్నాం. అలాగే ఇంకా రూ.100 కోట్ల బకాయిలు ఉన్నాయి. వసతి గృహాల్లో ఉంటున్న వారికి ఆ బకాయిలను తీర్చేసి, ఆ రకంగా పెంచే కార్యక్రమం చేయాలి. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలు పెంచమని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. With true letter and spirit. ఆ విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ఆలోచన చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.43,862 కోట్లు అని చెప్పారు. స్పెషల్ ప్యాకేజీ నుంచి రూ.1,108 కోట్లు వస్తాయని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం నుండి రూ.1,718 కోట్లు, కేంద్ర ప్రభుత్వ పథకాలు రూ.1,700 కోట్ల పైనా మొత్తం వస్తాయని చెబుతున్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వంలో ఎన్ని యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ పెండింగ్‌లో ఉన్నాయి? ఈ సంవత్సరం ఎంత రావాలి? కోటిన్నర టర్నోవర్‌కి రాష్ట్రాలకు అధికారం ఇచ్చారా? దాంట్లో విజయం సాధించారా, లేదా? రెండవది – మన SOTR 16 నుండి 18 శాతానికి పోయిన నేపథ్యంలో జిఎస్‌టి వలన మనకు వచ్చే మేలు ఏమిటో చెప్పవలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అలాగే legislature employees కి పే హైక్ చేస్తామని గత బడ్జెట్ సమావేశంలో చెప్పారు. వారికి పే హైక్ చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? అదేవిధంగా పిఆర్‌సి బకాయిల గురించి రెండున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. జూలై 2016 నుంచి జనవరి 2017 వరకు రెండు డి.ఎ. లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అలాగే హైకోర్టులో పిల్ (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) పెండింగ్‌లో ఉంది. కాబట్టి రాష్ట్ర స్థాయి ఆర్థిక కమీషన్ వేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? లేదా?

ఇంత బ్రహ్మాండమైన బడ్జెట్ ప్రవేశపెట్టి, బంగారు బాటగా తీర్చిదిద్దుతామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు హైపవర్ ఛైర్మన్‌గా, తమరు మెంబర్ కన్వీనర్‌గా ఉండి, కంట్రోలింగ్ అండ్ మానిటరింగ్ మెకానిజం లీకేజెస్ లేకుండా ఆలోచన చేస్తే బాగుంటుంది. అదేవిధంగా మా ఖమ్మం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? దీనిగురించి గత సంవత్సరంలో కూడా అష్యూరెన్స్ ఇచ్చారు. గత బడ్జెట్‌లో భద్రాద్రికోసం రూ.100 కోట్లు కేటాయించారు కానీ, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. శ్రీరామ నవమి పండుగ రోజు దగ్గరకు వస్తోంది. యాదాద్రికోసం రూ.100 కోట్లకు పైన బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

ఇటీవల మేము ఖమ్మం కార్పోరేషన్ మీటింగ్‌కు వెళ్లినప్పుడు, అక్కడ వివిధ గ్రాంట్లు, అంశాలకు సంబంధించి బడ్జెట్ 2017-2018 అంచనాల ప్రకారం ముఖ్యమంత్రి వాగ్దానపు నిధి నెం.1 కాలంలో జీరో అని ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు భద్రాద్రికోసం బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని అనౌన్స్ చేశారు కాబట్టి వారి మీద గౌరవంతో అడుగుతున్నాను. దానికోసం నిధులు కేటాయించే ఆలోచన ఏమైనా ఉన్నదా? క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! Clarifications میں
آپ نے موقع دیا، آپ کا بہت بہت شکریہ۔ دو تین quick چیزیں۔ صاحب! بجٹ میں اسلامک سنٹر کے لئے سی ایم صاحب نے
چالیس کروڑ دیے ہیں، اس کے لئے میں آپ کا خاص طور پر شکریہ ادا کرنا چاہ رہا تھا۔ انیس الغرباء یتیم خانہ کے لئے بھی آپ نے ایکس
کروڑ دیے ہیں۔ آپ نے جو minorities budget دیا ہے 1249 کروڑ کا، اس میں ہم مسلسل ایک کام کے لئے
represent کر رہے ہیں۔ میں فینانس منسٹر صاحب سے خاص طور پر یہ کہنا چاہوں گا کہ our Christian brothers,
they get one scheme to go on pilgrimage once in their lifetime to Jerusalem. اس
میں سبسڈی دیتے ہیں۔ Similarly, my community goes to Karbala, Iraq during the month
of Muharram for pilgrimage, تو اس میں کافی غریب لوگ ہیں جو کوشش کرتے ہیں، لیکن زندگی میں ایک بار بھی نہیں جا
پاتے ہیں۔ For that, we had earlier represented to the previous Governments
also. میں آپ کے ذریعہ یہ representation ہمارے فینانس منسٹر صاحب کو دینا چاہتا ہوں۔ یہ کام ایسا ہے کہ اگر آپ پانچ کروڑ
کا ایک چھوٹا allocation دیں on similar guidelines that our Christian brothers are getting,
I think that I will really appreciate the Government, اور اس سے ہٹ کر آپ نے شادی مبارک میں بھی
بڑھایا ہے، وہ ایک بہت بڑا کام ہوا ہے۔ اس کے لئے بھی میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ اور finally آپ نے GST میں بھی کافی
چیزیں بتائی ہیں۔ جب تک یہ clarity آئے گی، جو rates fix کرتا ہے، وہ تمام چیزیں ہو جائیں گی تو we will get a
better picture. میں آپ کا پھر سے شکریہ ادا کرتے ہوئے through you Sir, I would like to give this
representation to our Hon'ble Finance Minister with a hope that he will positively accept my request. Thank you so much.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, డబుల్ బెడ్రూం పథకాన్ని ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజనకు అనుసంధానం చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? 19,000 ఇండ్లను నిర్మించబోతున్నామని చెబుతున్నారు. అవి ఎంత వరకు పూర్తయినాయి? మొన్ననే ఒక విషయం గురించి అడగడం జరిగింది. నల్సార్ యూనివర్శిటీకి రూ.10.00 కోట్లు రిక్వెస్ట్ చేశారు. కాబట్టి దానిగురించి ఆలోచన చేయవలసిన అవసరముంది. ఇంతకు ముందు పిఆర్‌సి బకాయిల గురించి మిత్రులు అడిగారు. ఈ మూడింటి గురించి వివరించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఎప్పుడు మాట్లాడినా, వారి ఖమ్మం జిల్లా గురించే మాట్లాడతారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో చెప్పింది ఉత్తర్వు లాగా భావిస్తాం, తప్పకుండా అమలు జరిగేలా చూస్తాం. వారి ఖమ్మం జిల్లా, భద్రాచలం రాముడికి ఏవైతే డబ్బులు ఇవ్వాలో, అవి తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఖమ్మంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి గారు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. అది ఎప్పుడు అని చెప్పలేను కాని మొత్తానికి ఉంది.

రెండవది – జిఎస్‌టిలో రూ.1.5 కోట్ల లోపు ఉన్నటువంటి టర్నోవర్ ఏదైతే ఉందో, అది రాష్ట్ర పరిధిలో ఉండాలని కోరాం. ఎందుకంటే చిన్న డీలర్లకి సంబంధించిన సమాచారం అంతా కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారంతో లింకప్ అయి ఉంటుంది. అతి ముఖ్యమైనది ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉండేటటువంటి రీచ్ మండల స్థాయి, గ్రామ స్థాయి వరకు ఉంటుంది కానీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం అప్‌టు జిల్లా హెడ్ క్వార్టర్స్ వరకే ఉంటుంది. కాబట్టి మనం కొట్లాడితే రూ.1.5 కోట్ల లోపు ఉన్నటువంటి టర్నోవర్ డీలర్లకి డీల్ చేసే వాళ్లు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నిజానికి మనది consumption State అని, తరువాతే production State అనే అభిప్రాయమున్నది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనకు 16 ½ శాతం SOTR ఉంది. వారు 14 శాతం మాత్రమే గ్రోత్ రేట్‌గా మనకు నిర్ణయించారు. 14 శాతం తక్కువ ఉంటే ప్రశ్న ఉత్పన్నం కాదు. నాకు తెలిసి ఎక్కువ ఉండే ఆస్కారం ఉండదు కాబట్టి మనం కేంద్ర ప్రభుత్వ సహాయంలో ఉండకపోవచ్చు.

మూడవది – హైదరాబాద్‌లో సర్వీస్ సెక్టార్ ఎక్కువగా ఉన్నది. గతంలో సర్వీస్ సెక్టార్ అంతా కూడా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండేది. మనకు సర్వీస్ సెక్టార్ రేపు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి కొంత లాభం వచ్చే ఆస్కారం ఎక్కువ ఉందని అంచనా చేసుకుంటున్నాను. Is it true or not particularsలోకి వెళితేగాని తెలియదు అధ్యక్షా.

ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు అడిగారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వానికి 76,000 ఇండ్లకోసం

ప్రతిపాదనలు పంపించాం. మనం ఇక్కడ కట్టే ప్రతి ఇంటికి వారి కాంట్రిబ్యూషన్ కూడా తప్పకుండా తీసుకుంటాం. కేంద్ర ప్రభుత్వం గనుక రెండు లక్షల ఇళ్లను మంజూరు చేస్తే మరీ సంతోషం. అలాగే నల్సార్ యూనివర్సిటీ విషయంలో తప్పకుండా పాజిటివ్‌గా రియాక్ట్ అవుతాము. అదేవిధంగా గౌరవ సభ్యులు యాదవరెడ్డి సాబ్ మాట్లాడుతూ, డబ్బులు ఇస్తున్నారంటే, మీరు మ్యాచింగ్ లాంటిది ఇవ్వరా అని అడిగారు. తప్పకుండా వంద శాతం ఇస్తాం. వారు ఎంఎల్‌సి నిధులు గనుక ఇచ్చినట్లయితే స్కూళ్ల ఫర్నీచర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు పెడతాం. మంచి ఆలోచన చేశారు. నిజంగా గ్రామీణ ప్రాంతాలలో అక్కడికి వచ్చే ఖర్చు ఏదైనా ఉందంటే, అది విద్య. దీనిమీద వారు పాజిటివ్ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి గౌరవ మంత్రి గారితో మాట్లాడి, వారు రెండు కోట్లు లేదా కోటిన్నర రూపాయలు ఇచ్చినా ఇంకొక రూ.3.5 కోట్లు కలిపి మొత్తం రూ.5.00 కోట్లు ఇచ్చే ప్రతిపాదన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే రాష్ట్రవాటా, కేంద్రవాటా గురించి ఈ దఫా కొంత ఆశతో ఉన్నాం. నీతి ఆయోగ్ రెండు రికమెండేషన్స్ చేసింది. ఒకటి – తెలంగాణ రాష్ట్రం వాటర్ గ్రిడ్ విషయంలో చాలా గొప్పగా వ్యవహరిస్తున్నదని, దేశానికే ఆదర్శంగా ఉందని కాబట్టి దానికి సపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఆలోచన ఉన్నది. రెండు – తెలంగాణ రాష్ట్రం మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్నందువల్ల కేంద్ర ప్రభుత్వం అప్రిషియేట్ చేసిందని తమరికి తెలుసు. ఆశ ఉంది చావలేదు. ఈ దఫా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసాకి రాష్ట్ర ప్రభుత్వం తన కాంట్రిబ్యూషన్ ఇచ్చి ప్రతి పైసాను కూడా ఆయా డిపార్టుమెంట్లకు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.8,627 కోట్లు ఇస్తే, మనం మ్యాచింగ్ లాంటిది రూ.13,114 కోట్లు డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చి ఖర్చు పెట్టి ఈసారి యు.సి. లు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం హ్యాపెనింగ్ స్టేట్‌గా ఉంది. అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం కూడా ఉంది కాబట్టి కేంద్రం ఏమైనా కనికరిస్తుందనే నమ్మకం ఉంది.

అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో రెండు విషయాలు అనౌన్స్ చేశారు. గతంలో పిఎఫ్ కట్టుకొని బీడి కార్మికులు ఎవరైతే ఉన్నారో, వారి కుటుంబాల్లో అత్తలకో, మామలకో ఎవరికైనా పింఛను వస్తే, మరొకరికి ఇవ్వడం లేదు. అటువంటి వారు దాదాపు 81,000 మంది ఉన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి వారి ఇంట్లో ఉన్న పెద్ద మనుషులకు పింఛన్ వచ్చినా కూడా పిఎఫ్ కార్డు ఉన్న 81,000 మందికి రూ.1,000 ల భృతి ఇవ్వబోతున్నామని అనౌన్స్ చేశాం.

నా చరిత్రలో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి మొదలు పెట్టి 10 సంవత్సరాల కాలంపాటు స్కాలర్‌షిప్స్ కోసం కొట్లాడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇంత పెద్ద మొత్తంలో వెల్ఫేర్ హాస్టల్స్ కోసం, బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం స్కాలర్‌షిప్స్ పెంచిన చరిత్ర లేదు. అది ఈ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేయడం జరిగింది. ఇందులో దాదాపు 18 లక్షల మందికి లబ్ధి చేకూరే ఆస్కారముంది. ప్రభుత్వ హాస్టల్స్‌లో చదివే విద్యార్థులు...... 1) కాలేజ్ అడాప్టెడ్ హాస్టల్స్ విద్యార్థులకు 2) స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్స్ ఉన్న వారికి 3) డే స్కాలర్స్ స్టూడెంట్స్‌కి అధ్యక్షా.

వారికి పెంచిన పద్ధతి, 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.750/–లు ఉంటే, రూ.950/– లకు పెంచడం జరిగింది. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.850/–లు ఉంటే, రూ.1,100/– లకు పెంచడం జరిగింది. ఇంటర్ నుంచి డిగ్రీ వరకు (పోస్ట్ మెట్రిక్) ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.1.050/–లు ఉంటే, రూ.1,400/– లకు పెంచడం జరిగింది. కాలేజ్ అడాప్టెడ్ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్స్ వారు కలిసి కిరాయికి తీసుకొని వండుకునే ఇండ్లు. డే స్కాలర్స్ స్టూడెంట్స్ విషయంలో కూడా ప్రొఫెషనల్ కోర్సులు, పి.జి. కోర్సులు, డిగ్రీ విద్యార్థులు, ఇంటర్మీడియెట్ విద్యార్థులు దీంట్లో ఉంటారు. వారికి ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులకి ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.962/–లు ఉంటే, రూ.1,500/– లకు పెంచడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థులకు ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.682/–లు ఉంటే, రూ.1,500/– లకు పెంచడం జరిగింది. నాకు తెలిసి వారు కూడా పెంచమని కోరలేదు అధ్యక్షా.

అలాగే డిగ్రీ చదివే విద్యార్థులకి ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.520/–లు ఉంటే, రూ.1,000/– లకు పెంచడం జరిగింది. ఇంటర్మీడియెట్ చదివే విద్యార్థులకి ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.520/–లు ఉంటే, రూ.750/– లకు పెంచడం జరిగింది. స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్స్, డే స్కాలర్స్‌కి ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.442/–లు ఉంటే, రూ.650/– లకు పెంచడం జరిగింది. పి.జి. కోర్సులకి ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.442/–లు ఉంటే, రూ.650/– లకు పెంచడం జరిగింది. డిగ్రీ కోర్సుకి ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.325/–లు ఉంటే, రూ.500/– లకు పెంచడం జరిగింది. ఇంటర్మీడియట్ కోర్సుకి ప్రస్తుత స్కాలర్‌షిప్ నెలకు రూ.325/–లు ఉంటే, రూ.500/– లకు

పెంచడం జరిగింది. ఈ విధంగా 18,000 లక్షల మందికి స్కాలర్‌షిప్స్ పెంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి కానుకగా ఇచ్చింది.

## VI. GOVERNMENT BILLS

### L.A. BILL NO.4 OF 2017:

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 (L.A. Bill No.4 of 2017)" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.4 of 2017."

(PAUSE)

The motion was carried and the Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the L.A.Bill No.4 of 2017.

SRI EATALA RAJENDER, (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 (L.A. Bill No.4 of 2017)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 (L.A. Bill No.4 of 2017)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

### L.A. BILL NO.5 OF 2017:

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 (L.A. Bill No.5 of 2017)" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.5 of 2017."

(PAUSE)

The motion was carried and the Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the L.A.Bill No.5 of 2017.

SRI EATALA RAJENDER, (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 (L.A. Bill No.5 of 2017)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 (L.A. Bill No.5 of 2017)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

### ప్రకటన

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ సభ్యులందరికీ ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. 29.03.2017 న శ్రీ యం. రంగారెడ్డి మరియు శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ శాసన పరిషత్తు సభ్యులుగా పదవి విరమణ చేయబోతున్నారు. ఆ రోజున ఈ సభ సమావేశంలో ఉండదు కనుక వారికి ఇదే వీడ్కోలు సభగా భావించవలసిందిగా కోరుతున్నాను. అనుభవజ్ఞులు మరియు శాసన కార్యనిర్వహణ పట్ల పూర్తి అవగాహన కలిగిన వీరి పదవీ విరమణ ఈ చట్ట సభకు, వ్యక్తిగతంగా నాకు పెద్ద లోటు అని భావిస్తున్నాను. ఈ సభ నిర్వహణకు అందించిన సహాయ, సహకారాలకుగాను వారికి ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై వారు చేసిన ప్రసంగాలు ఈ ఎగువ సభ ఔన్నత్యాన్ని పెంపొందింప చేశాయి అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదని తెలియజేస్తున్నాను. వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించగలరని నేను మీ అందరి పక్షాన ఆశిస్తున్నాను.